విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 20 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## కాంగ్రెస్ అమ్ములపొదిలో
# కాళేశ్వరాస్త్రం!

### కేసీఆరే లక్ష్యంగా సంధించేందుకు సిద్ధం

పంద్రాగస్టు తర్వాత జరిగే అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో దాడికి సన్నద్ధం
అంతర్గత సమస్యలతో సతమతమవుతున్న బీఆర్ఎసకు నివేదికతో కొత్త తలనొప్పి
వివరణకు అసెంబ్లీకి కేసీఆర్ రావాల్సిందే!
రాకుంటే కాంగ్రెస్ చేతికి ఆయుధం ఇచ్చినట్లే
ఇప్పటికే 'కారు' దిగిపోతున్న నేతలు
అరెస్టులు మొదలైతే మరిన్ని ఫిరాయింపులు
భవితపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఆందోళన!



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్, -ప్రజాస్వేచ్ఛ

అధికార కాంగ్రెస్ పార్టీ అమ్ములపొదిలో 'కాళేశ్వర' అస్త్రం చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ జరిపి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అధికారపక్షానికి సరికొత్త ఆయుధంగా మారింది. మాజీ సీఎం కేసీఆరే లక్ష్యంగా ఈ అస్త్రాన్ని సంధించేందుకు కాంగ్రెస్ సర్కారు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే అంతర్గత సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ వేదికగా తూర్పారపట్టేందుకు సిద్ధమవుతోంది. పంద్రాగస్టు తర్వాత జరగనున్న అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీని గుక్కతిప్పుకోనివ్వకుండా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో కొద్ది రోజుల్లో జరగనున్న వర్షాకాల సమావేశాలు రాష్ట్రంలో సరికొత్త రాజకీయ సమీకరణాలకు దారితీస్తాయా? అన్న చర్చ రాజకీయవర్గాల్లో జోరుగా నడుస్తోంది. అసెంబ్లీ నిబంధనల ప్రకారం సెప్టెంబరు 26లోపు వర్షాకాల సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. దీంతో పంద్రాగస్టు తర్వాత సమావేశాలు జరిగే అవకాశం ఉందని ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. కాళేశ్వరం వైఫల్యానికి అప్పటి సీఎం కేసీఆరే ప్రధాన కారకుడని కమిషన్ తేల్చడంతో కాంగ్రెస్ సహజంగా ఆయనే టార్గెట్ కానున్నారు. అయితే, అసెంబ్లీలో జరుగుతున్న చర్చల్లో పాల్గొనాలంటూ కేసీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి గతంలో పలుమార్లు కోరినా ఆయ న సభకు రాలేదు. తాజాగా కమిషన్ నివేదికపై జరి గే చర్చలో పాల్గొని సమాధానం చెప్పక తప్పని పరిస్థితి కేసీఆర్‌కు ఏర్పడింది. ఆయన సమాధానం చెప్పకుంటే ప్రజల్లోకి కచ్చితంగా తప్పుడు సంకేతాలు వెళ్తాయని రాజకీయవిశ్లేషకులు అంటున్నారు.

### అసలే సమస్యలు.. ఆపై నివేదిక..

ఎమ్మెల్సీ కవిత వ్యవహారం సహా పలు అంతర్గత సమస్యలతో సతమతమవుతున్న బీఆర్ఎస్‌కు కాళేశ్వరం నివేదిక రూపంలో కొత్త తలనొప్పి వచ్చినట్లయింది. ఈ నివేదిక ఏ పరిణామాలకు దారి తీస్తుందోనని ఆ పార్టీ నేతలు గుబులు పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన కొద్ది నెలల్లోనే పది మంది బీఆర్ఎస ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటూ రాలేదు. సిటింగ్ స్థానమైన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతాలో చేరింది. ఎమ్మెల్సీ కవిత తరచూ చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు ఆ పార్టీలో అంతర్గత సమస్యలను ఎత్తిచూపుతున్నాయి. ఈ తరుణంలో జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆ పార్టీపై తీవ్ర ప్రభావమే చూపుతుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో కమిషన్ నివేదికపై చర్చ అనంతరం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్న ఆలోచనలోనూ ప్రభుత్వం ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే పార్టీ ముఖ్యనాయకుల అరెస్టులూ జరిగే అవకాశం ఉం టుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పరిణామాలు గులాబీ పార్టీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందంటున్నారు. మరోవైపు బీజేపీ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందన్న అభిప్రాయా లూ వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎసలో ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల వల్లే మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, కొండబాల కోటేశ్వర్‌రావు వంటి వారు 'కారు' దిగేశారని.. కాళేశ్వరం వైఫల్యంపై చట్టపరమైన చర్యలు ప్రారంభమైతే మరికొందరు నాయకులు ఇదే బాటలో నడుస్తారంటున్నారు. పార్టీ ఎమ్మెల్యేల్లో రాజకీయ భవిష్యత్తు పట్ల అభద్రతాభావం ఏర్పడితే మరిన్ని ఫిరాయింపులు ఉండొచ్చని పేర్కొంటున్నారు.



వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 20 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## సరిహద్దుల్లో చైనాఆక్రమణలు

- రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఘాటు హెచ్చరిక
- ఆధారాలు ఉన్నాయా అంటు పశ్నలు

న్యూఢిల్లీ -ప్రజాస్వేచ్ఛ
సుప్రీంకోర్టు సోమవారం రాహుల్ గాంధీకి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. 2020 గల్వాన్ వ్యాలీలో జరిగిన ఘర్షణల గురించి ఆయన చేసిన కామెంట్స్ కారణంగా ఈ హెచ్చరిక చేసింది. రాహుల్, తన భారత్ జోడో యాత్రలో చైనా 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని పేర్కొన్నారు. ఆ మాటలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌ల బెంచ్ రాహుల్‌ని సీరియస్‌గా ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భూమిని చైనా

-మిగతా 3 లో




## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

### హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు

- దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తాం
- 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ
- లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్ -ప్రజాస్వేచ్ఛ
లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు

-మిగతా 3 లో



## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

- మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక

వాషింగ్టన్, -ప్రజాస్వేచ్ఛ
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'రష్యాతో

-మిగతా 3 లో

## ఐదేళ్లలో రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత..

- లోక్‌సభలో గణాంకాలను వెల్లడించిన మంత్రి..!




న్యూఢిల్లీ -ప్రజాస్వేచ్ఛ
2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంక్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక

-మిగతా 3 లో

## కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

- అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం
- లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం
- అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన



హైదరాబాద్, -ప్రజాస్వేచ్ఛ
కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

-మిగతా 3 లో

## కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి



- కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్
- కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు
- పార్టీ శ్రేణులకు కేసీఆర్ పిలుపు

గజ్వెల్,-ప్రజాస్వేచ్ఛ
కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్

-మిగతా 3 లో



## కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు

- 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్, -ప్రజాస్వేచ్ఛ
కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే..

-మిగతా 3 లో



## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన
- నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్
- అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక

హైదరాబాద్,-ప్రజాస్వేచ్ఛ
హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, పంజాగుట్ట, అమీర్‌పేట, మధురానగర్, బోరబండ, యూసుఫ్‌నగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, మెహదీపట్నం, లంగర్‌హౌస్, కార్వాన్, గోల్కొండ, జియాగూడ ప్రాంతాల్లో వర్షం పడింది. ఖైరతాబాద్, లక్డీకపూల్, మాదాపూర్ కూకట్‌పల్లి, హైదర్‌నగర్, వివేకానందనగర్, హిమాయత్‌నగర్, కోఠి, సుల్తాన్ బజార్, బషీర్‌భాగ్, కాప్రా, చందానగర్,

-మిగతా 3 లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం



- ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ

హైదరాబాద్, -ప్రజాస్వేచ్ఛ
ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి

## కవిత బీసీ రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్



- నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం
- ఇందిరాభవన్‌గా నామకరణం
- ఫోన్ చేసి అభినందించిన సీఎం
- జాగృతి కవిత ఎవరో తెలియదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

నల్లగొండ, -ప్రజాస్వేచ్ఛ
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు.

-మిగతా 3 లో


# జమ్ము కశ్మీరుకు రాష్ట్ర హెూదా పునరుద్ధరణ?

## రాష్ట్రపతితో మోదీ-షా భేటీపై ఊహాగానాలు



**న్యూఢిల్లీ,-ప్రజాస్వేచ్ఛ**
ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంట వెంటనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కావడంతో జమ్ము కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించే విషయమై వీరు సమావేశం అయి ఉంటారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు వెల్లువెత్తాయి. జమ్ము కశ్మీరుకు చెందిన బీజేపీ అధ్యక్షుడితోపాటు మరి కొందరు నాయకులతో అమిత్ షా విడిగా సమావేశం కావడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. ఆరేళ్ల క్రితం ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసి జమ్ము కశ్మీరును కేంద్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడగొట్టింది.ప్రధాని మోదీ మంగళవారం ఎన్‌డీఏ ఎంపీలతో కీలక సమావేశం నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు వార్షికోత్సవం జరగడానికి ముందు జరుగుతున్న ఈ వరుస సమావేశాల కారణంగా ఊహాగానాలకు ఆస్కారం ఏర్పడింది. ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్ముతో సమావేశమయ్యారు. ఈ భేటీ వివరాలు వెల్లడి కాకపోవడం గమనార్హం. రాష్ట్రపతితో మోదీ భేటీ ముగిసిన కొన్ని గంటల్లోనే హెూం మంత్రి అమిత్ షా కూడా రాష్ట్రపతితో భేటీ అయ్యారు.

# సనాతన బానిసత్వాన్ని అంతంచేసే ఆయుధం అదొక్కటే..



**న్యూఢిల్లీ, -ప్రజాస్వేచ్ఛ**
నియంతృత్వాన్ని, సనాతన బానిసత్వాన్ని అంతం చేయగల ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని ప్రముఖ నటుడు, మక్కల్ నీది మైయమ్ పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ అన్నారు. సినీ నటుడు సూర్య కు ఎడ్యుకేషన్ చారిటీ అయిన అగరం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రజలు మరే ఆయుధాన్ని చేతిలోకి తీసుకోకుండా కేవలం విద్యను మాత్రమే గట్టిగా పట్టుకోవాలని కమల్ హాసన్ సూచించారు. విద్య లేకుండా మనం గెలవలేమని, బహుసంఖ్యాక మూరు?లు (మూదర్గల్) మనలను ఓడించగలరని వ్యాఖ్యానించారు. అందుకే మనం విద్యను గట్టిగా పట్టుకోవాలని అన్నారు. విద్యా వ్యవస్థలు, సామాజిక సాధికారతపై ప్రభుత్వం పెట్టుబడులు పెట్టాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు.ఇక 2017 నుంచి అమల్లో ఉన్న 'నీట్' విధానాన్ని కమల్ హాసన్ తీవ్రంగా విమర్శించారు. ఇది ఆర్థికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యార్థుల వైద్య విద్య కలలను నాశనం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. సామాజిక సేవ అనేది ఒక ముళ్ల కిరీటమని అన్నారు. సినిమాలో మంచి నటనకు కిరీటం లభిస్తుందని, సామాజిక సేవకు మాత్రం ముళ్ల కిరీటం లభిస్తుందని వ్యాఖ్యానించారు.ఆ ముళ్ల కిరీటాన్ని ధరించడానికి బలమైన హృదయం కావాలని కమల్ హాసన్ అన్నారు. సామాజిక సేవను ఎవరూ మన కోసం చేయరని, మనమే చేయాలని సూచించారు. నాయకత్వం అంటే ఒక స్థానంలో కూర్చుని పాలించడం కాదని, సమాజంలో కనిపించకుండా సేవ చేయడమని కమల్ హాసన్ అన్నారు.

# శ్రీకృష్ణుడే మొదటి మధ్యవర్తి..

## బంకే బీహారీ ఆలయం కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య



**న్యూఢిల్లీ, -ప్రజాస్వేచ్ఛ**
శ్రీకృష్ణుడు తొలి మధ్యవర్తి అని సుప్రీంకోర్టు సోమవారం వ్యాఖ్యానించింది. బృందావనంలోని శ్రీ బంకే బీహారీ దేవాలయం కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ దేవాలయం నిధులు రూ.500 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను జారీ చేయడంతో వివాదం ఏర్పడింది. ఈ వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం చెప్పింది. ఈ దేవాలయం ట్రస్ట్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య వివాదాన్ని పరిష్కరించేందుకు ఓ కమిటీని నియమిస్తామని తెలిపింది. ఆర్డినెన్స్‌ను జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆత్రుతగా వ్యవహరించిందని ప్రశ్నించింది. ఈ ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను అలహాబాద్ హైకోర్టు పరీక్షించాలని తెలిపింది. దేవాలయం నిధులను వినియోగించేందుకు సుప్రీంకోర్టు అనుమతిని పొందడంలో ప్రభుత్వం పాటించిన గోప్యత పట్ల అసమ్మతి వ్యక్తం చేసింది.

# ప్రధాని మోడీతో గోవా గవర్నరు అశోక్ గజపతిరాజు భేటీ



**న్యూఢిల్లీ-ప్రజాస్వేచ్ఛ**
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో గోవా గవర్నరు అశోక్ గజపతిరాజు భేటీ అయ్యారు. గోవా గవర్నరుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అశోక్ గజపతిరాజు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగానే ప్రధాని మోడీని సోమవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. తనను గోవా గవర్నరుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య వివిధ అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

# పాకిస్థాన్‌లో కుండపోత వర్షాలు.

## 300 మంది మృతి



**న్యూఢిల్లీ -ప్రజాస్వేచ్ఛ**
పొరుగు దేశం పాకిస్థాన్ ను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. రుతుపవనాల ప్రభావంతో నెల రోజులకు పైగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. దాదాపు 300 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. వర్ష బీభత్సానికి రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. వందలాది ఇండ్లు దెబ్బతిన్నాయి. దేశవ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది.పాక్ విపత్తు నిర్వహణ సంస్థ పంచుకున్న డేటా ప్రకారం.. జూన్ 26 నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు 299 మంది మరణించారు. ఇందులో 140 మంది చిన్నారులే ఉండటం కలచివేస్తోంది. ఇక ఈ వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో దేశ వ్యాప్తంగా 715 మంది గాయపడ్డారు. అందులో 239 మంది చిన్నారులు కాగా, 204 మంది మహిళలు, 272మంది పురుషులు ఉన్నారు. రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి 1,676 ఇండ్లు దెబ్బతిన్నాయి. 562 ఇండ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. 428 మూగజీవాలు కూడా మృత్యువాత పడ్డాయి. రానున్న మూడు రోజులు దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# స్తంభించిన పార్లమెంటు


## -ఎస్ఐఆర్‌పై చర్చకు ప్రతిపక్షం పట్టు




**న్యూఢిల్లీ -ప్రజాస్వేచ్ఛ**
బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. దీంతో పార్లమెంటు స్తంభించింది. లోక్‌సభ ప్రారంభం కాగానే ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపిలు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే సభను స్పీకరు ఓం బిర్లా మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. సభ వాయిదా అనంతరం పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, దేశంలో రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును ప్రభుత్వం ఖూనీ చేస్తోందని, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికల ప్రక్రియను దెబ్బతీస్తోందని విమర్శించారు. బీహార్‌లో ఎస్ఐఆర్‌తో పెద్ద సంఖ్యలో ఓటర్లను తొలగిం చడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్‌పై పార్లమెంట్లో సమగ్రమైన, పారదర్శకమైన చర్చ జరపాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించాలని కోరారు. ఎస్ఐఆర్ అణగారిన వర్గాలను తీవ్రంగా ప్రభావితం చేసిందని, త్వరలో అస్సాం, పశ్చిమ బెంగాల్ వంటి ఇతర రాష్ట్రాలకూ విస్తరించే అవకాశం ఉందని అన్నారు. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. దీంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు. నిమిషాల్లోనే సభ వాయిదా పడింది. మధ్యాహ్నం 2గంటలకు సభ తిరిగి సమావేశమైనపుడు సభాధ్యక్ష స్థానంలో వున్న జగదాంబికా పాల్ మాట్లాడుతూ, రెండు కీలకమైన క్రీడా బిల్లులు సోమవారం సభలో చర్చకు వున్నాయని, వాటిపై చర్చించి, ఆమోదించకపోతే, క్రీడాకారులకు న్యాయం జరగదని అన్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, క్రీడా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కూడా ఇదే రీతిలో అభిప్రాయాలు వ్యక్తం చేశారు. గందరగోళం కొనసాగుతుండగానే ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కస్టమ్స్ సుంకాలపై తీర్మానాన్ని ప్రతిపాదించారు. దాన్ని మూజువాణీ ఓటుతో ఆమోదించారు.

# శిబూసోరెన్ ఇకలేరు

## రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు సంతాపం



**న్యూఢిల్లీ, --ప్రజాస్వేచ్ఛ**
ఆదివాసీ నేత, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపకుల్లో ఒకరైన శిబూ సోరెన్ (81) సోమవారం కన్నుమూశారు. ఆయన కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సోషల్ మీడియా పోస్టు ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. కిడ్నీ సంబంధిత సమస్యతో శిబూ సోరెన్ నెల రోజులకు పైగా దేశ రాజధానిలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గత 38ఏళ్లుగా జార్ఖండ్ ముక్తి మోర్చా నేతగా కొనసాగుతున్న శిబూను పార్టీ ఫౌండింగ్ పాట్రన్‌గా గుర్తించారు. ఆయన మృతికి సంతాపసూచకంగా జార?ండ్ ప్రభుత్వం మూడు రోజులు సంతాపదినాలు ప్రకటించింది. మంగళ వారం ప్రభుత్వ పాఠశాలలు మూతపడనున్నాయి. జెఎంఎం ప్రధాన కార్యాలయంలో పార్టీ పతాకాన్ని అవనతం చేశారు. ఆయన మరణ వార్త తెలియగానే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేరళ, తెలంగాణా సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, స్పీకర్ ఓం బిర్లా సహా పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నేతలు సంతాపం ప్రకటించారు. ప్రధాని, రాష్ట్రపతి, ప్రతిపక్ష నేతలు ఆస్పత్రికి వెళ్ళి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. ఆదివాసీల హక్కుల కోసం, సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన నేత అని కొనియాడారు. జార?ండ్ ప్రజల మనసులో ఆయన ఎప్పటికీ నిలిచిపోతారని పేర్కొన్నారు. శిబూ భౌతికకాయం ప్రత్యేక విమానంలో సోమవారం సాయంత్రానికి రాంచి చేరుకుంది. వెంట ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ దంపతులు వున్నారు. విమానాశ్రయం వెలుపల, రహదారుల పొడవునా వేలాదిమంది ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనకు నివాళులర్పించేందుకు వేచివున్నారు.

# రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసులో విచారణ నిలిపివేత

## -2వేల కిలోమీటర్లు ఆక్రమించారని మీకెలా తెలుసు ?

## -రాహుల్‌ను ప్రశ్నించిన సుప్రీం బెంచ్



**న్యూఢిల్లీ -ప్రజాస్వేచ్ఛ**
లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసులో విచారణను సుప్రీంకోర్టు సోమవారం నిలిపివేసింది. భారత్ జోడోయాత్ర సందర్భంగా సరిహద్దుల్లో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణల గురించి మీడియాతో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై లక్నో కోర్టులో క్రిమినల్ పరువునష్టం కేసు దాఖలైన సంగతి తెలిసిందే. 'భారత భూభాగంలో చైనా 2వేల కిలోమీటర్లు ఆక్రమించిందని మీకు ఎలా తెలుసు? మీరు అక్కడ ఉన్నారా? అందుకు సాక్ష్యంగా మీ దగ్గర ఏదైనా విశ్వసనీయమైన ఆధారం ఉందా? మీరు నిజమైన భారతీయులైతే ఇటువంటి వ్యాఖ్యలు చేయరు" అని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎ.జి.మాసిలతో కూడిన ధర్మాసనం రాహుల్ గాంధీని ప్రశ్నించింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సమాచారాన్ని బహిర్గతం చేయడానికే తన క్లయింట్ ఈ వ్యాఖ్యలు చేశారని రాహుల్ తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది ఎ.ఎం.సింఘ్వీ, న్యాయవాది ప్రసన్న కోర్టుకు తెలిపారు. "మీరేం చెప్పాలనుకున్నా పార్లమెంటులో మాట్లాడాలి, ఎందుకంటే ఇవన్నీ పార్లమెంట్‌లో మాట్లాడాల్సిన విషయాలు, కానీ మీరు సోషల్ మీడియా పోస్టుల్లో ఎందుకు మాట్లాడారు? అని ధర్మాసనం ప్రశ్నించింది. వివిధ కోర్టుల్లో రాహుల్‌పై 20కి పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఇవన్నీ కూడా ఆయన ప్రసంగాలకు సంబంధించినవేనని రాహుల్ తరపున వాదనలు వినిపిస్తున్న సింఘ్వీ తెలిపారు. తనను కేసులతో అణచివేయాలని అనేక మంది చూస్తున్నారని అన్నారు. ఈ చర్యలన్నీ కూడా చట్టపరమైన యుద్ధాలే తప్ప మరొకటి కాదని అన్నారు. ఇటువంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ విధానాలు, వైఖరులపై రాహుల్ గాంధీ వ్యతిరేకతను వ్యక్తం చేయకుండా ఆయన నోరు నొక్కేందుకు యత్నిస్తున్నారని సింఘ్వీ వాదించారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

(మొదటి తరువాయి)

తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

(మొదటి తరువాయి)

దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.


# కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి

(మొదటి తరువాయి)

పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ- అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ-లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ వ్యాప్తంగా
# భారీ వర్షాలు

(మొదటి తరువాయి)



మూసాపేట, బేగంపేట, మల్కాజ్‌గిరి, కాప్రా, ముషీరాబాద్, మెహదీపట్నం, గోషామహల్, మలక్‌పేట, చార్మినార్, సరూర్‌నగర్, గాజులరామారం, తో పాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. కేవలం గంట నుంచి గంటన్నర సమయంలోనే కుండపోత వర్షం పడింది. అత్యధికంగా అత్యధికంగా షేక్‌పేట11.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. కుత్బుల్లాపూర్ పరిధిలోని మహదేవపురంలో 10.7, కూకట్‌పల్లి రాజీవ్‌గృహకల్పలో 8.2, ద్వారకానగర్ 8.7, ఆదర్శనగర్ 6.8, మూసాపేట 7.1, బాలానగర్ 7.5, రహమత్‌నగర్ 6.6, యూసుఫ్‌గూడ 10.2, అమీర్‌పేట మైత్రివనంలో 8.3, ఖైరతాబాద్ 8.8, వెంకట్రావ్‌నగర్ కాలనీ 77.7, ఆసిఫ్‌నగర్‌లో 7.5, ఖైతరాబాద్‌లో 7.9, నాంపల్లి ఎల్‌బీస్టేడియం పరిసరాల్లో 6.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. వర్షాలతో హైదరాబాద్ జంట నగరాల పరిధిలోని పలుచోట్ల వర్షం నీరు నిలిచిపోయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రాజ్‌భవన్ ఎదుట భారీగా వరద నీరు నిలిచిపోయింది. మరో వర్షం కారణంగా హైదరాబాద్‌లో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. బంజారాహిల్స్ రోడ్12లో విరించి సిగ్నల్ వైపు భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. గంట సమయం నుంచి వాహనాలు అడుగు కూడా కదలలేదు. వర్షంతో ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

(మొదటి తరువాయి)

నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు- తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరపున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపర్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేడ్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

# సరిహద్దుల్లో చైనాఆక్రమణలు

(మొదటి తరువాయి)

తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కాదా అని జస్టిస్ దత్తా అడిగారు. మీరు అక్కడ ఉన్నారని, మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా అని అడిగింది. రాహుల్ తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదించారు. రాహుల్ అలాంటి మాటలు చెప్పకపోతే, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఎలా ఉంటారని సింఘ్వీ అన్నారు. దీనికి జస్టిస్ దత్తా మరి ఇలాంటివి పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అయినా, ఈ కేసును కొట్టివేయాలన్న రాహుల్ విజ్ఞప్తిపై కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ కేసు కొనసాగనుందని చెప్పింది. సింఘ్వీ, ఈ కేసులో కొన్ని తప్పులు జరిగాయని చెప్పారు. పోలీసులు రాహుల్‌కి ముందస్తు విచారణ అవకాశం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని వాదించారు. గతంలో, మే నెలలో అలహాబాద్ హైకోర్టు కూడా రాహుల్ పిటిషన్‌ను తిరస్కరించింది. లక్నోలో ప్రత్యేక కోర్టు రాహుల్‌కు ఫిబ్రవరిలో సమన్స్ జారీ చేసి, ఆయనపై విచారణకు ఆదేశించింది. హైకోర్టు జడ్జి సుభాష్.. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు అంటే సైన్యాన్ని అవమానించేలా మాట్లాడే హక్కు కాదని పేర్కొన్నారు. ఈ కేసు మొదట 2022 డిసెంబర్‌లో ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో బయటకొచ్చింది. రాహుల్ గాంధీ సైన్యం గురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. రాహుల్ మాత్రం ఈ ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపితమని చెప్పారు. రాహుల్ ఈ విషయాన్ని పలుమార్లు పునరావృతం చేశారు. 2023 జనవరిలో జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కూడా, చైనా మన భూమిని ఆక్రమించిందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని ఖండించింది.

# మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

(మొదటి తరువాయి)

యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు. అందుకే భారత్‌పై సుంకాలను మరింత పెంచబోతున్నామని ట్రంప్ పేర్కొన్నారు.

# ఐదేళ్లలో రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత..

(మొదటి తరువాయి)

సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది.ఈ కేసుల్లో రూ.58,772 కోట్ల పన్ను ఎగవేత జరిగిందని.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2.30 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత, 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపుగా రూ.1.32లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను గుర్తించారని, 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.73,238కోట్లు, 2021 ఆర్థిక సంవత్సరంలో రూ.49,384 కోట్ల జీఎస్టీ ఎగవేత జరిగిందని అధికారులు గుర్తించారు. గడిచిన ఐదేళ్లలో సీజీఎస్టీ ఫీల్డ్ అధికారులు రూ.91,370 కేసుల్లో దాదాపు రూ.7.08 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను అధికారులు గుర్తించారన్నారు. ఈక ఆలంలో స్వచ్ఛంద డిపాజిట్ల ద్వారా వసూలు చేసిన పన్నులు రూ.1.29 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. 2021 ఆర్థిక సంవత్సరం నుంచి 2025 ఆర్థిక సంవత్సరం మధ్య 44,938 కేసుల్లో దాదాపు రూ.1.79 లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పన్ను ఎగవేత వేసినట్లు కేంద్రం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం, జీఎస్టీఎన్ పన్ను ఎగువేతను నివారించేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి చౌదరి లోక్‌సభలో తెలిపారు. ఈ-ఇన్వాయిస్ ద్వారా డిజిటలైజేషన్, జీఎస్టీ రివ్యూ తదితర చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే చర్యలన్నీ పన్ను ఎగవేతదారులను పట్టుకోవడంలో సహాయపడుతాయని చౌదరి లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. సవరించిన అంచనాలతో పోలిస్తే వాస్తవ నికర కేంద్ర జీఎస్టీ వసూళ్లపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నికర సీజీఎస్టీ వసూళ్లు సవరించిన అంచనాలలో 96.7 శాతమని చౌదరి అన్నారు. నికర సీజీఎస్టీలో సీజీఎస్టీ, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ, పరిహార సెస్ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. 2025 ఆర్థిక సంవత్సరంలో వాస్తవ వసూళ్లు రూ.10.26 లక్షల కోట్లకుపైగా ఉండగా, సవరించిన అంచనాలు దాదాపు రూ.10.62 లక్షల కోట్లు. 2024 ఆర్థిక సంవత్సరంలో నికర సీజీఎస్టీ వసూళ్లు రూ.9.57 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. సవరించిన అంచనాలు రూ.9.56 లక్షల కోట్లలో 100.1శాతం.

# కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు

(మొదటి తరువాయి)

10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

# కవిత బీసీ రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్

(మొదటి తరువాయి)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు. కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. ఎపి తలపెట్టిన బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు. భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఆపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు.

## సంపాదకీయం

# చట్టాలు కాలరాచి.. నీతివాక్యాలు మాట్లాడడమా ?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటుంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకలుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు. బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు. ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ
హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలో అసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు-న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్-తెలుగుదేశం - కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్ధతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు.

# ఆహారం కోసం వెళ్తే కంట్లో కాల్చారు!

**-గాజాలో ఇజ్రాయిల్ దళాల ఘాతుకాలు**
**-తాజా దాడుల్లో 57మంది మృతి**



**గాజా -ప్రజాస్వేచ్ఛ**
ఆకలితో విలవిలలాడుతూ ఆహార కేంద్రాలకు చేరుకుంటున్న అభాగ్యులపై ఇజ్రాయిల్ సేనలు అమానుషంగా వ్యవహరిస్తున్నాయి. గాజాలో అమెరికా, ఇజ్రాయిల్ మద్దతుతో నడుస్తున్న జిహెచ్ఎఫ్ కేంద్రాల వద్ద పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. ఏ మూల నుంచి కాల్పులు జరుగుతాయో తెలీక అన్నార్తులు భయం గుప్పిట్లో ప్రాణాలు అరచేత పట్టుకొని వేచి చూస్తున్నారు. తాజాగా ఓ పాలస్తీనా యువకుడు తన కుటుంబ ఆహార అవసరాల కోసం సహాయ కేంద్రం వద్ద వేచి ఉండగా ఇజ్రాయిల్ సైనికులు అతని తలపై గురి పెట్టి కాల్పులు జరపడంతో ఎడమ కన్ను కోల్పోయాడు. తన శరీరంలోకి అప్పటికే బుల్లెట్ దిగిందని, అయినా ఇజ్రాయిల్ సైనికులు తనపై కాల్పులు కొనసాగించారని 14 సంవత్సరాల అబ్దుల్ రహమాన్ అబూ జబార్ చెప్పాడు. కాల్పులకు భయపడిపోయానని, చావు తప్పదని అనుకున్నాననితెలిపాడు. ఆస్పత్రి పడకపై కంటి మీద బ్యాండేజ్ కట్టుతో కన్పించిన జబార్ ఆ సంఘటనను తలచుకొని వణికిపోయాడు. 'ఆహార పంపిణీ కేంద్రానికి వెళ్లడం అదే మొదటిసారి. కుటుంబ సభ్యులకు, నాకు తినడానికి ఏమీ లేకపోవడంతో అక్కడికి వెళ్లాను. జనంతో కలిసి ముందుకు నడిచాను. ఐదు గంటల తర్వాత పంపిణీ కేంద్రం వద్దకు చేరుకున్నా. ఇజ్రాయిల్ సైనికులు కాల్పులు మొదలు పెట్టడంతో మేమంతా పరుగులు తీశాం. అప్పుడు కూడా వారు కాల్పులు ఆపలేదు. ఆ కాల్పుల హోరులో నా శరీరంలో ఏదో విద్యుత్ ప్రసరించినట్టు ఫీలై కింద పడిపోయా. ఎక్కడున్నానో తెలియలేదు. చివరికి ఎలాగో లేచాను. నా తలపై కాల్పులు జరిగాయని ఓ వ్యక్తి చెప్పాడు' అని వివరించాడు.

ఆస్పత్రిలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. విద్యుత్ లేకపోవడంతో వైద్యుడు ఫోన్ లైట్‌తోనే జబార్‌ను పరీక్షించారు. ఏమైనా కన్పిస్తోందా అని ఆయన అడిగారు. జబార్ ఏమీ చూడలేకపోయాడు. కాల్పుల కారణంగా జరిగిన గాయంతో జబార్ కన్ను దెబ్బతిన్నదని వైద్యుడు నిర్ధారించారు. అతనికి శస్త్రచికిత్స చేశారు కానీ చూపు వస్తుందా లేదా అన్నది తెలియడం లేదు.

**ఒక్కరోజే మార్చురీకి 119 మృతదేహాలు**

ఇజ్రాయిల్ దళాల దాడితో దెబ్బతిన్న భవనాలు, ఇతర ప్రదేశాల శిథిలాల నుంచి వెలికితీసిన మృతదేహాలు ఆస్పత్రులకు చేరుకుంటున్నాయి. ఒక్క ఆదివారం నాడే 119 మృతదేహాలను తీసుకొచ్చారు. గాయాలపాలైన 866 మందికి చికిత్స జరుగుతోంది. ఆదివారం ఇజ్రాయిల్ దళాలు జరిపిన కాల్పులలో 92 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో సహాయ కేంద్రాల వద్ద చనిపోయిన వారే 56 మంది ఉన్నారు.

# బెంగాలీ విదేశీ భాషనా?


**-హెూం శాఖ క్షమాపణలు చెప్పాలని సిపిఎం డిమాండ్**
**-జాతీయ గీతాన్ని రచించిన భాషను అవమానించడమే : స్టాలిన్**
**-నిరసనలకు మమత పిలుపు**



**చెన్నై, కొల్‌కతా -ప్రజాస్వేచ్ఛ**
బెంగాలీ భాషను 'బంగ్లాదేశీ భాష'గా తప్పుగా పేర్కొంటూ ఢిల్లీ పోలీసులు లేఖను జారీ చేయడాన్ని పలు పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఆ లేఖ ఢిల్లీ పోలీసుల ఆందోళనకరమైన వైఖరిని ప్రతిబింబిస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. అక్రమ బంగ్లాదేశీ ఇమ్మిగ్రెంట్లుగా అనుమానిస్తూ బెంగాలీ మాట్లాడే వ్యక్తులు అనేకమందిని వారు అరెస్టు చేస్తున్నారని, ప్రత్యేకమైన శైలితో బెంగాలీ భాష ఒక్కటే వుందనే వాస్తవాన్ని పూర్తిగా విస్మరించారని దీన్ని బట్టి తెలుస్తోందని పొలిట్‌బ్యూరో తెలిపింది. 'భారతదేశంలోని జాతీయ భాషల్లో బెంగాలీ ఒకటి. దీన్ని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గుర్తించారు. అటువంటి ఈ భాషను విదేశీ భాషగా ముద్ర వేస్తూ కేంద్ర హెూం శాఖ పరిధిలో పనిచేసే ఢిల్లీ పోలీసులే రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తు న్నారు. బెంగాలీ భాష మాట్లాడే వ్యక్తుల పట్ల పదే పదే తన వ్యతిరేకతను చూపించే అమిత్ షా నేతృత్వంలోని హెూం మంత్రిత్వ శాఖ వైఖరి ఏమిటనేది దీంతో తెలుస్తోంది. పొరుగునున్న దేశంతో భాషను పంచుకుంటున్నారనే కారణంతో బెంగాలీలను చొరబాటుదారులుగా చూపించేందుకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతున్న నీచమైన ఎత్తుగడను ఈ మొత్తం ప్రహసనం వెల్లడిస్తోంది. వివిధ రాష్ట్రాల్లో, పోలీసులు బెంగాలీలను ముఖ్యంగా నిరుపేదలైన వలస కార్మికులను వేధిస్తున్నారు. వారిని అక్రమంగా నిర్బంధిస్తున్నారు. చాలామందిని వేధింపులకు గురి చేస్తూ, వారి పట్ల అసభ్యంగా వ్యవహరిస్తూ, కనీసం న్యాయబద్ధమైన ప్రక్రియను కూడా అనుసరించ కుండానే వారిని తరలించేస్తున్నారు. బెంగాలీ మాట్లాడే పౌరులను వేధించడానికి కేంద్రప్రభుత్వం తక్షణమే స్వస్తి పలకాలని' సిపిఎం పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. బెంగాలీని విదేశీ బాషగా గుర్తించినందుకు హెూం మంత్రిత్వ శాఖ క్షమాపణలు చెప్పాలని, అందుకు బాధ్యులైన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరింది.


# రష్యా యుద్ధానికి సాయపడుతున్నారు !

**-భారత్‌పై ట్రంప్ సహాయకుడి ఆరోపణలు**



**వాషింగ్టన్ -ప్రజాస్వేచ్ఛ**
మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న యుద్ధానికి భారత్ ఆర్థికంగా సాయపడుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహాయకుడు, శ్వేతసౌధంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్టీఫెన్ మిల్లర్ ఆరోపించారు. రష్యా నుంచి చమురు కొనుగోలును ఆపేయాలని, లేకుంటే జరిమానా తప్పదని భారత్‌పై ట్రంప్ ఒత్తిడి పెంచుతున్న తరుణంలో మిల్లర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఫాక్స్ న్యూస్‌కు చెందిన 'సండే మార్నింగ్ ఫీచర్స్'కు మిల్లర్ ఇంటర్వ్యూ ఇస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ట్రంప్ చెప్పింది చాలా స్పష్టంగా ఉంది. రష్యా నుంచి చమురును కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై ఆ దేశం చేస్తున్న యుద్ధానికి భారత్ ఆర్థికంగా చేయూతనందించడం ఆమోదయోగ్యం కాదని ట్రంప్ చెప్పారు' అని అన్నారు. అమెరికా హెచ్చరికలు ఎలా ఉన్నప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ కొనసాగిస్తుందని న్యూఢిల్లీలోని ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి.

# ఎస్ఐఆర్ పై చర్చకు కేంద్రం అంగీకరించాలి



**న్యూఢిల్లీ-ప్రజాస్వేచ్ఛ**
బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పై పార్లమెంటులో చర్చించడానికి కేంద్రం అంగీకరించాలని వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ వాద్రా డిమాండ్ చేశారు. జూలై 21న పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల్లో త్వరలో ఎన్నికలు జరగబోయే బీహార్‌లో ఎన్నికల సంఘం (ఇసి) ఎస్ఐఆర్ ప్రక్రియను చేపట్టింది. పార్లమెంటు సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. నిరసనలు చేశారు. అయినా కేంద్రం ఎస్ఐఆర్‌పై చర్చకు సిద్ధపడడం లేదు. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ ఎంతో కీలకమైన అంశం కాబట్టి.. కచ్చితంగా చర్చ జరగాలని.. చర్చించడానికి కేంద్రం అంగీకరించాలని ప్రియాంక కోరారు.కాగా, సోమవారం పార్లమెంటు వెలుపల ప్రియాంక మీడియాతో మాట్లాడుతూ.. 'ఎస్ఐఆర్ అనేది చాలా కీలకమైన అంశం. ఇది ఓటరు జాబితాకు సంబంధించిన విషయమైతే.. మనం ఈ అంశంపై ఎందుకు లేవనెత్తకూడదు? ఈ అంశంపై చర్చించడానికి కేంద్రం అంగీకరించాలి' అని ఆమె అన్నారు. ఎస్ఐఆర్, ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత్ - పాక్ కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు జోక్యం చేసుకోవడంపైన.. తదితర అంశాలపై చర్చ జరగాలని లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. వీరి నిరసనల మధ్యే సభను స్పీకర్ ఓంబిర్లా మధ్యాహ్నం 2 వరకు వాయిదా వేశారు.

# ఎయిర్ ఇండియా విమానంలో బొద్దింకలు..



**హైదరాబాద్-ప్రజాస్వేచ్ఛ**
అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం అనంతరం దేశీయ దిగ్గజ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తోంది. ప్రమాదం తర్వాత నుంచి సంస్థకు చెందిన పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు, బాంబు బెదిరింపులతో నిత్యం వార్తల్లో నిలిచింది. తాజాగా ఆ సంస్థ మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచింది. ఈసారి విమానంలో బొద్దింకలే అందుకు కారణం. శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి కోల్‌కతా మీదుగా ముంబైకి వెళ్తున్న AI 180 విమానంలో బొద్దింకలు కనిపించడంతో గందరగోళం నెలకొంది. వీటివల్ల ఇద్దరు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. దీంతో క్యాబిన్ సిబ్బంది సదరు ప్రయాణికులను అదే క్యాబిన్‌లోని వేరే సీట్లకు మార్చారు. ఆ తర్వాత విమానం ఫ్యూయల్ ఫిల్లింగ్‌కోసం కోల్‌కతాలో ఆగినప్పుడు గ్రౌండ్ సిబ్బంది విమానాన్ని డీప్ క్లీన్ చేసినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. సాధారణంగా తమ సిబ్బంది విమానాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తారని, అయితే కొన్నిసార్లు గ్రౌండ్ ఆపరేషన్ల సమయంలో కీటకాలు విమానంలోకి ప్రవేశిస్తాయని పేర్కొన్నారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# అప్రమత్తంగా ఉండండి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టండి : కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలనీ, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విపత్తు సహాయక బృందాలు అందుబాటులో ఉండి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలన్నారు. జీహెచ్ఎంసీతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రానున్న రెండు మూడు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పడికప్పుడు తగిన సూచనలు చేయాలని సూచించారు.

# రాంచంద్రపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన..



ఆర్మూర్, ప్రజా స్వేచ్ఛ...

ఆలూర్ మండలం రాంచంద్రపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీఓ గంగాధర్, కాంగ్రెస్ నాయకులు సక్కి ప్రభాకర్ సోమవారం పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం వలన చాలామంది ఇల్లు లేని వారికి ఈ ఐదు లక్షల సాయం అందడం వలన ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు తప్పనిసరిగా నిర్మించుకోవాల్సిందిగా కోరడం జరిగింది.అదేవిధంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ..గ్రామంలో నిర్మించినటువంటి ఇళ్లకు ఎప్పటికప్పుడు ఫోటోలు అప్లోడ్ చెయ్యాలని హౌసింగ్ ఏఈకి ఆదేశించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర,కాంగ్రెస్ నాయకులు,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మొక్కలు పంపిణీ



ఆర్మూర్ ,ప్రజా స్వేచ్ఛ...

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా యువజన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్ ఆధ్వర్యంలో 19వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు రెండు మొక్కలు నాటి పచ్చదనాన్ని మరియు ఆరోగ్యాన్ని పెంపొందించాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ యువజన గౌడ సంఘం అధ్యక్షులు భక్తుల శ్రీనివాస్ గౌడ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

**-అర్హతకు మించి వైద్యం చేయరాదు,**
**-ఆర్.ఎం.పి వైద్యుల తో సమీక్షా సమావేశం**
**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్,**

మహబూబాబాద్, ప్రజా స్వేచ్ఛ

సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డి.ఎస్.పి తిరుపతిరావు, ఐఎంఐ అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, సి డబ్ల్యూ సి మెంబర్స్, సంబంధిత వైద్య అధికారులు, లతో కలిసి జిల్లాలోని ఆర్ఎంపి లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో లింగ నిర్ధారణ పరీక్షలు, అర్హతకు మించి వైద్యం చేయడం అని తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ సూచనల ప్రకారం మాత్రమే వైద్య




సేవలు కొనసాగించాలని ఆయన అన్నారు, కొన్ని కొన్ని సందర్భాలలో క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి సెంటర్లను సందర్శించగా అనధికారికంగా వైద్య సేవలు కొనసాగిన దృశ్యాలను గమనించడం జరిగిందన్నారు, అట్టి చర్య ఎట్టి పరిస్థితుల్లో చేయరాదని ఆయన ఆర్ఎంపి వైద్యులను ఆదేశించారు,డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి వైద్యుల సేవలు బాధ్యతాయుతంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలి అని చెప్పారు, కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవలు అందించారని వారికి గుర్తుకు చేశారు,సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, మెంబర్స్ పరికిపండ్ల అశోక్, అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, సంబంధిత వైద్యుడు ప్రోగ్రాం అధికారులు ఆర్ఎంపి వైద్యులకు తగు సూచనలు చేశారు, ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కె ప్రసాద్, రాజు,సిబ్బంది ఆర్ఎంపి వైద్యుల సంఘం నుండి రవీంద్రాచారి, నజీర్, అధిక సంఖ్యలో ఆర్ఎంపి, పి ఎం పి వైద్యులు పాల్గొన్నారు,

# హాస్పిటల్స్ మేనేజ్మెంట్ బాధ్యతగా వ్యవహరించాలి

**-హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్**

హన్మకొండ, ప్రజా స్వేచ్ఛ

హనుమకొండ స్టేషన్ పరిధిలోని ఉన్న అన్ని హాస్పిటల్స్ పిఆర్ఓ, మేనేజర్ లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పేషెంట్‌కి అవసరం లేకపోయినా ఖరీదైన స్కాన్లు, బ్లడ్ టెస్టులు చేయించడంమందులు, సేవలు తీసుకోకపోయినా వాటికి బిల్లులు తయారు చేయడం సాధారణ వాడుక గదులను ఐసియూ అని చూపించడం.ఎక్కువ డబ్బు వసూలు చేయడం,అసలు డాక్టర్లను కాకుండా ట్రైనింగ్ డాక్టర్లతో చికిత్స చేయించడం,రోగికి, కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం ఇవ్వకపోవడం వంటి వాటికి పాల్పడినట్లు పిర్యాదు వస్తే కేసులు నమోదు చేసి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు తప్పనిసరిగా కింది విషయాలు ముఖ్యంగా గుర్తుంచుకోవాలి.పేషెంట్స్ ఎల్లప్పుడూ బిల్లులు, ప్రిస్క్రిప్షన్లు తీసుకోవాలి.ముఖ్యంగా పెద్ద చికిత్సల విషయంలో రెండో అభిప్రాయం తీసుకోవాలని, హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌కి లేఖ లేదా ఈమెయిల్ రూపంలో ఫిర్యాదు చేయాలి.జిల్లా ఆరోగ్య అధికారులు లేదా హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి ఫిర్యాదు చేయవచ్చునని ఆరోగ్య శాఖ అధికారులను సంప్రదించాలి.ఏదైనా మీకు అన్యాయం జరిగినట్లు అనిపిస్తే జిల్లా కలెక్టర్ లేదా డీఎమ్ ఆఫీసులో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అదే కాకుండా ముఖ్యంగా హాస్పటల్ ముందు ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు వారి వాహనాలను మరియు ఆసుపత్రి అంబులెన్స్ లను రోడ్డు పై అడ్డగోలుగా పెడుతున్నారని ఆ విధంగా ఇతర ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారని చెప్పారు ఆస్పత్రి వద్ద ఏదైనా పేషెంట్ విషయంలో గొడవ జరిగితే ముందే పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని కోరారు. ఆస్పత్రిలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని రోడ్డు వైపు కూడా కెమెరాలు ఉండేటట్టు చూడాలని కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ముత్యాలమ్మ గుడి భూమి పూజ కార్యక్రమం



నాంపల్లి ,ప్రజా స్వేచ్ఛ ...

సోమవారం నాడు నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ముత్యాలమ్మ గుడి నిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఎస్సీ కాలనీ గుడి నిర్మాణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బచ్చనబోయిన కృష్ణ యాదవ్ తనవంత్ సహకారంతో అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయ కమిటీ నిర్వాకులు మాట్లాడుతూ వడ్డేపల్లి గ్రామ ప్రజలకు శ్రీ రేణుక ఎల్లమ్మ ముత్యాలమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని , దేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలని, గుడి నిర్మాణంలో భాగంగా ఎస్సీ కాలనీవాసులు అందరూ సహకారాలు అందిస్తూ గుడి నిర్మాణ భాగంలో భాగస్తులు కావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బుషిపాక ఎట్టయ్య, వైస్ చైర్మన్ కాటిక కుమార్, రామాలయం ఆలయ కమిటీ వైస్ చైర్మన్ బుషిపాక శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి బుషిపాక వెంకటేశ్వర్లు, కోశాధికారి బుషిపాక అశోక్, కార్యదర్శి జడ ప్రశాంత్, గ్రామ పెద్దలు, ఊరి పాక వెంకటయ్య బుషిపాక నాగరాజు ,కాటిక మహేష్, బుషీపాక గోపాల్, కాటిక నరేందర్,, బుషి పాక వెంకటయ్య,, బుషి ఆలయ కమిటీ మెంబర్లు బుషిపాక ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆశల చిగురు, సేవా రాజకీయానికి నూతన నిర్వచనం.

మహబూబాబాద్ జిల్లా , ప్రజా స్వేచ్ఛ

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండలో జన్మించిన లూనావత్ కృష్ణ నాయక్, పేదల మధ్య నుంచి వచ్చినా పేదలకే అండగా నిలిచిన ప్రజానాయకుడు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఈ యువకుడు బాల్యమునుంచి తండ్రికి పొలాల్లో సహాయం చేస్తూనే చదువులోనూ ప్రతిభ చూపాడు. ఇంటర్మీడియట్ వరకు చదివి, విద్యతో పాటు సమాజాన్ని మారుస్తూ రాజకీయ జీవితంలో అడుగుపెట్టాడు. పక్కనే ఉన్న పేదల ఇళ్లలో తాగునీటి కష్టాలు, వృద్ధులకు అందని పింఛన్లు, అనాథ బాలలకు మద్దతు లేని పరిస్థితులు ఆయన్ని బాధించాయి. ఈ నేపథ్యంలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీకి చేరిన తర్వాత యూత్ నేతగా



ఎదిగారు. ప్రజల సమస్యలపై పోరాటాలు చేశారు. మండల స్థాయిలో నాయకత్వం అందిస్తూ, తన గ్రామం కోసం ఎప్పుడూ అంకితభావంతో పనిచేశారు. గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, మహిళల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడం ఆయన ప్రజలకు కలిసిరాని గొంతుగా నిలుస్తున్నాయని చాటిచెప్పింది. ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆశయం ఆయనలో దృఢమైంది. ప్రజల ఆశీర్వాదం కోరుకుంటూ, గ్రామ అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నారు. నూతన మద్దతు ధరల కేంద్రం, మహిళా సంఘాల ఏర్పాటు, యువతకు శిక్షణ శిబిరాలు, డిజిటల్ సేవల సమకూర్చడం వంటి ప్రణాళికలు ఆయన కలల్లో ఉన్నాయి. తన సేవలతో అనేక నాయకుల ప్రశంసలు అందుకున్నారు. పేదలకు, వృద్ధులకు, విద్యార్థులకు చేస్తున్న సేవలు కృష్ణ నాయక్‌ను “పేదల ఆశల ప్రతీక”గా తీర్చిదిద్దాయి.

# సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికం

**-జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు**



ప్రజాస్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి

సైబర్ నేరగాళ్లవలలో విద్యావంతులే అధికం అని జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగం విస్తృతంగా పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరలు కూడా వేగంగా పెరుగుతున్నాయని అన్నారు. ఆశ,భయము,మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు.బ్యాంకు అధికారులమని ఫోన్ చేస్తే నమ్మవద్దని,మీకు ఏమైనా అనుమానం ఉంటే సంబంధిత బ్యాంకు అధికారులను సంప్రదించలన్నారు.అదేవిధంగా ప్రజలు సామాజిక మాధ్యమాలలో కనిపించే లోన్ అప్లికేషన్ ద్వారా లోన్లు తీసుకోవద్దని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా కాల్ చేసి లోన్ ఇస్తామని చెప్తే నమ్మి మోసపోవద్దని, మీ వ్యక్తిగత వివరాలను ఎవరికి చెప్పకుండా ఉండాలన్నారు. మనకు జాబ్ ఇచ్చేవారు మనకు డబ్బులు ఇస్తారు కానీ మనల్ని డబ్బులు ఎందుకు అడుగుతారు అనే విశషయాన్ని గమనించి జాగ్రత్తగా ఉండాలన్నారు.కళ బృందం ద్వారా కాలేజ్ లలో,గ్రామాలలో ఎన్నో అవగాహనా కార్యక్రమలు చేపడుతున్నామని అన్నారు.ప్రతి ఒక్కరు సైబర్ నేరల పైన అవగాహనా కలిగి ఉండాలన్నారు.సైబర్ నేరగళ్ల వలలోవిద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని అన్నారు.ప్రతి ఒక్కరూ అవగాహన అప్రమత్తతే ముఖ్యమని అన్నారు. ఇపుడు సమాజంలో మల్టిలెవెల్ మార్కెటింగ్ ఫ్రాడ్స్,ఇన్వేస్ట్మెంట్ ఫ్రాడ్స్,జాబ్ ఫ్రాడ్స్, లోన్ యాప్ ఫ్రాడ్స్, యాప్ లింక్ ద్వారా జరిగే ఫ్రాడ్స్,ఎక్కువగాజరుగుతున్నాయాని అన్నారు.ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# బ్రో జోన్ ఫ్యాషన్ హబ్ నూతన షాపు ప్రారంభం



ప్రజాస్వేచ్ఛ వలిగొండ

వలిగొండ మండల కేంద్రంలో బ్రో జోన్ ఫ్యాషన్ హబ్ నూతన షాపును ప్రోపరేటర్ రచ్చ మణిదీప్ సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా అందుబాటైన ధరలో తాము తెచ్చిన దరకు అత్య అధిక విలువను కలిగి ఉందని ఈ పట్టణానికి చెందిన కస్టమర్లకు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక జిన్ ప్యాంట్లు టీ షర్టు ఫ్యాషన్ హబ్ లభించునని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రచ్చ యాదగిరి లక్ష్మి.రచ్చ సౌజన్య గణేష్.రచ్చ సునీత శ్రీనివాస్. చంద్రమ్మ సూర్యనారాయణ. అనూష.కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు


# పలు దేవాలయాలకు విరాళాలు అందజేసిన కృష్ణ మూర్తి చారి



ప్రజాస్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి

రామచంద్రపురం మండలంలో ఆదివారం పలు దేవాలయాలలో జరిగిన బోనాలు మరియు తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున నల్ల పోచమ్మ తల్లి బోనాల కొరకు 15, 116 రూపాయలు, కనకదుర్గ సేవా సమితి తొట్టెల ఊరేగింపు కొరకు 5000 రూపాయలు, బొంబాయి కాలనీ పలారం బండి ఊరేగింపు కొరకు 3000 రూపాయలు, కాచిరెడ్డిపల్లి తొట్టెల మరియు ఫలారం బండి కొరకు 3000 రూపాయలు, దుర్గామాత బోనాల కొరకు 3000 రూపాయలు, శ్రీనివాస్ నగర్ కాలనీ తొట్టెల ఊరేగింపు కార్యక్రమం కొరకు 3000 రూపాయలు, బొంబాయి కాలనీ తొట్టెల ఊరేగింపు కార్యక్రమం కొరకు 3000 రూపాయలు,శ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాల జాతర పలారం బండి ఊరేగింపు కొరకు 3000 రూపాయలు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపి, అందరూ బాగుండాలని, మంచిగా వర్షాలు పడాలని, అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



మెట్ పల్లి -పజాస్వేచ్ఛ

శేరిలింగంపల్లి ఎల్విజి క్రికెట్ గ్రౌండ్ పక్కన ఓల్డ్ లింగంపల్లి గ్రామం శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆగస్టు ఆదివారం మూడో తేదీన శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ను ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి మన్నించి భేరి రామచందర్ యాదవ్ ఆ అమ్మవారి దర్శనార్థం వచ్చి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని సకల జనులు సంతోషంగా ఉండాలని వారు వారి రంగంలో అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ యువత చక్కని మార్గంలో ప్రయాణిస్తూ చక్కగా ఎదిగి చెడు మార్గంలో ప్రయాణించకుండా సన్మార్గంలో ప్రయాణిస్తూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ దైవాన్ని ప్రార్థిస్తూ భక్తి భావంతో ముందుకు సాగుతూ అభయ ఆంజనేయులుగా తమ లోని శక్తులను వెలికి తీసి దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. ఇది కేవలం యువతకు మాత్రమే సాధ్యమని మీ అందరి పైన ఆ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. చెడు మార్గం శరీర తృప్తినిస్తే సన్మార్గం ఆత్మసంతృప్తినిస్తుందని అన్నారు. మీరందరూ చక్కగా ఆ పోచమ్మ తల్లిని ప్రార్థిస్తూ ఆ తల్లి కృపకు పాత్రులు కాగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆ తల్లి చల్లని దీవెనలు అందరి పైలా ఉండాలని కోరుకున్నానని అన్నారు శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి బండి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పోతరాజులు బ్యాండ్ మేళాలకు ఘనంగా అట మాటలతో ఊరేగింపు మేకల బాబు యాదవ్,, అందెల సత్యనారాయణ యాదవ్, అందెల జయరాం యాదవ్, భరత్, రఘు గౌడ్, కిట్టు ముదిరాజ్, కొయ్యడ మనిష్ యాదవ్, మరియు గ్రామ పెద్దలు యువజన నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం.

**టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్**





మెట్ పల్లి -ప్రజాస్వేచ్ఛ

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని టీయుడబ్ల్యూజే (ఐజెయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్ అన్నారు. సోమవారం వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ మెట్ పల్లి కార్యవర్గ సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలకు తావివ్వకుండా యూనియన్ లో ఉన్న అందరి జర్నలిస్టుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టి యు డబ్ల్యు జే (ఐజెయు) యూనియన్ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు ముత్యాల రమేష్ , పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్ , రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, బాసెట్టి హరీష్ , విజయసాగర్, మహమ్మద్ అఫ్రోజ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు బొల్లం రాజు, ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్, సఫీ, రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక చెట్టు

**- ప్రకృతికి మన పూచిక: బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్**



ప్రజాస్వేచ్ఛ శేరి లింగంపల్లి ప్రతినిధి

శేరిలింగంపల్లి అసెంబ్లీ, హఫీజ్ పేట్ డివిజన్ డివిజన్ పరిధిలో "అమ్మ పేరుతో ఒక చెట్టు" కార్యక్రమాన్ని హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో గంగారం గ్రామం రోడ్,సుభాష్ నగర్ లో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ సమక్షంలో పోలింగ్ బూత్107,108,142లో మొక్కలు నాటడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్ మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు,ప్రకృతిని ప్రేమించడం మన సంస్కృతి భాగమని,పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా మలచుకోవాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దేవానంద్ (దేవాల్ )యాదవ్ రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,మాజీ కౌన్సిలర్ రమణయ్య ,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్,డివిజన్ బీజేపీ కార్యదర్శి రాజు యాదవ్,డివిజన్ బీజేపీ కోశాధికారి సుభాష్,బీజేపీ నాయకులు పి.శ్రీనివాస్,బాలరాజు,బీజేవైఎం నాయకులు మహేష్ గౌడ్,బీజేపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి,అవధూత్ కులకర్ణి,బూత్ నాయకులు,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలి

**-రెండు గ్రామాల్లో విధులు నిర్వహించడం వల్లే ఈ తప్పిదం**

**-పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి**



జగిత్యాల జిల్లా ప్రజాస్వేచ్ఛ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఫేస్ రికగ్నైజేశన్ యాప్ లో హాజరు వేసుకున్నారనే ఆరోపణతో బుగ్గారం మండలం చందయపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయగా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశంలో వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సస్పెన్షన్ కు గురైన పంచాయతీ కార్యదర్శి రాజన్న కు మరో గ్రామ పంచాయతీ అయిన సిరికొండ కు కూడా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆ సమయంలో చందయ్య పల్లిలో నిర్ణీత సమయం లోగా అటెండెన్స్ వేయాల్సి ఉండగా అక్కడి గ్రామ సహాయకునికి అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల ఈ పొరపాటు జరిగిందని, ఇది కావాలని చేసిన పొరపాటు కాదని, మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జూలై 1, 2 తేదీలలో సిరికొండలో విధుల్లో హాజరైన రాజన్న తన సహాయకుడికి చందయ్యపల్లిలో అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల అతనికి ఫేస్ రికగ్నేషన్ యాప్ పై అవగాహన లేకపోవడంతో పొరపాటున ముఖ్యమంత్రి ఫోటో అప్లోడ్ అయిందని వివరణ ఇచ్చారు. గత 18 నెలలుగా గ్రామ పంచాయతీలకు కేంద్ర నిధులు గాని, రాష్ట్ర నిధులు గాని రాకపోయినప్పటికీ తమ సొంత డబ్బులతో గ్రామ పంచాయతీకి సంబంధించిన అత్యవసర సేవలను అందిస్తున్నామని, గత ఆరు నెలల జీతం కూడా తమకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఖర్చు పెట్టిన బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు, పని భారం, ఒత్తిడితో పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతూ కూడా 98 శాతం మంది కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని ఎవరో కొంతమంది చేసిన తప్పిదానికి పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థను తప్పు పట్టడం సమంజసం కాదన్నారు. గ్రామపంచాయతీ విధులతోపాటు అదనపు పనుల వల్ల కూడా పంచాయతీ కార్యదర్శులు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా బాధ్యులు శ్రీకాంత్, సతీష్ కుమార్, రాజు, రవి తోపాటు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# బిజినెస్

## షాక్ ఇచ్చిన బంగారం, వెండి..!

### హైదరాబాద్‌లో తులం ఎంత ఉందంటే..?



బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. సోమవారం ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ రూ.400 పెరిగి రూ.98,020 చేరుకుంది. ఇక 22 క్యారెట్ల పసిడి రూ.300 పెరిగి రూ.97,800కి చేరుకుంది. అదే సమయంలో వెండి రూ.500 పెరిగి కిలోకు రూ.1.10లక్షలకు పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. రూపాయి బలహీనంగా మారడం, యూఎస్ స్థూల ఆర్థిక డేటా విడుదల నేపథ్యంలో బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయని.. ఈ డేటా అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరకు మద్దతు ఇవ్వడంతో ఔన్సుకు 3,355 డాలర్లకు చేరుకుంది. టారిఫ్ ఆందోళనలు, రూపాయి విలువ తగ్గడంతో ర్యాలీకి కారణమని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ (కమోడిటీ అండ్ కరెన్సీ) వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది పేర్కొన్నారు.రాబోయే వారంలో పెట్టుబడిదారులు రాబోయే ఆర్‌బీఐ RBI ద్రవ్య విధాన సమావేశం, యూఎస్ తయారీ డేటాపై దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో బులియన్ ధరల దిశపై మరింత మార్గదర్శనం చేస్తాయని పేర్కొన్నారు. మరో వైపు న్యూయార్క్‌లో బంగారం స్పాట్ ఔన్సుకు 3,363.83 వద్ద స్థిరంగా ఉన్నది. విదేశీ మార్కెట్లలో వెండి స్పాట్ ఔన్సుకు 37.20కి చేరుకుంది. మిరే అసెట్ షేర్ ఖాన్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ (ఫండమెంటల్ కరెన్సీస్అండ్ కమోడిటీస్) ప్రవీణ్ సింగ్ మాట్లాడుతూ.. గోల్డ్ స్పాట్ ఔన్సుకు 3,355 వద్ద ట్రేడవుతోందన్నారు. వడ్డీ రేటు కోతలను ఊహించి రిస్క్ ఆస్తులను వేలం వేస్తున్నారని.. సుంకాల ఆందోళనల కారణంగా భారత రూపాయిలో పతనం దేశీయ బంగారం ధరలకు మద్దతు ఇస్తోందని తెలిపారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 22 క్యారెట్ల గోల్డ్ రూ.92,950 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.1,01,400 పలుకుతున్నది. ఇక వెండి కిలోకు రూ.1.23లక్షలు పలుకుతున్నది.

## చాలాకాలం తర్వాత స్వల్పంగా బలపడ్డ రూపాయి

అమెరికన్ డాలర్ తో పోల్చితే రూపాయి మారకం విలువ సోమవారం స్వల్పంగా బలపడింది. కొంతకాలంగా క్షీణిస్తూ వస్తున్న రూపాయికి ఇది కాస్త ఊరటగా చెప్పవచ్చు. ఇవాళ ఫారెక్స్ మార్కెట్ లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 87.36 రూపాయల వద్ద స్థిరపడింది. దాంతో ఈ ఏడాదిలో నమోదైన గరిష్ఠ పతనం నుంచి రూపాయి కాస్త కోలుకున్నట్లయ్యింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఆ సమయంలో ఒక డాలర్‌కు రూ.88.10 వరకు చెల్లించాల్సి వచ్చింది. దాంతో పోలిస్తే ఇవాళ్టి 87.36 రూపాయలు కొంత సానుకూలమని చెప్పవచ్చు. అయితే ఈ మధ్యకాలంలో రూపాయి తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. గడిచిన ఏడాది కాలంలో రూపాయి విలువ 4.06 శాతం బలహీనపడగా.. గత నెల రోజుల్లోనే 1.77 శాతం పతనమైంది. ఈ ఏడాది జనవరి నుంచి చూసినప్పుడు డాలర్‌పై రూపాయి విలువ సుమారు 1.82 శాతం మేర నష్టపోయింది.



దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన గణాంకాలు, రిజర్వ్ బ్యాంక్ చర్యలు, లేదా ప్రపంచ మార్కెట్లలోని సానుకూల సెంటిమెంట్ లాంటి కారణాలవల్ల రూపాయికి డిమాండ్ పెరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే ఈ పురోగతి తాత్కాలికమే కావచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ త్రైమాసికం చివరి నాటికి డాలర్‌తో రూపాయి మారకం విలువ తిరిగి 87.52 రూపాయలకు చేరే అవకాశం ఉంది. రాబోయే 12 నెలల్లో కూడా రూపాయి మారకం విలువ స్వల్పంగా క్షీణించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్థిక వ్యవస్థలో స్థిరమైన మెరుగుదల ఉంటేనే రూపాయి విలువ దీర్ఘకాలంలో నిలదొక్కుకుంటుందని నిపుణులు చెబుతున్నారు.

## అత్యంత చౌకైన ఈ కారు ధర రూ. 4.23 లక్షలు.. 6 ఎయిర్ బ్యాగులు!

మారుతి భారత మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న కంపెనీలలో ఒకటి. ఇప్పుడు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మారుతి తన కార్ల దాదాపు అన్ని వేరియంట్లలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను చేర్చింది. ముఖ్యంగా అరీనా డీలర్‌షిప్‌లలో విక్రయించే చౌకైన కార్లలో ఖచ్చితంగా 6 ఎయిర్‌బ్యాగ్‌లు ఉంటాయి. ఈ జాబితాలో మారుతి చౌకైన ఎంట్రీ లెవల్ కారు ఆల్టో K10, సెలెరియో, వ్యాగన్‌ఆర్, స్విఫ్ట్, డిజైర్ వంటి మోడళ్లు ఉన్నాయి.

ఈ కార్లలో కంపెనీ 6 ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా మార్చినప్పటి నుండి ఈ కార్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. అయితే, ఈ అప్‌డేట్ కారణంగా ఈ కార్ల ధర పెరిగింది. కానీ 6 ఎయిర్‌బ్యాగ్‌లతో వచ్చే దేశంలో అత్యంత చౌకైన కారు



ధర రూ. 4.23 లక్షలు.

**లైనప్ అంతటా 6 ఎయిర్‌బ్యాగులు:**

దీనిపై కంపెనీ ఇటీవల మా మొత్తం లైనప్‌లో దాదాపు 6 ఎయిర్‌బ్యాగ్‌లను ఇన్‌స్టాల్ చేశామని తెలిపింది. దీని కారణంగా ఎంట్రీ-లెవల్ వేరియంట్‌లపై ప్రజల విశ్వాసం కూడా పెరిగింది. వ్యాగన్‌ఆర్ వంటి మోడళ్ల బుకింగ్‌లలో కంపెనీ అత్యధిక పెరుగుదలను చూస్తోంది. దీనితో పాటు సెలెరియో, వ్యాగన్‌ఆర్, స్విఫ్ట్ వంటి మోడళ్ల బుకింగ్‌లు జూలైలో 7 శాతం పెరిగాయి.

**ప్రీమియం వాహనాల అమ్మకాలలో తగ్గుదల:**

అదే సమయంలో మారుతి బ్రెజ్జా, ఫ్రాంక్స్, జిమ్నీ, గ్రాండ్ విటారా వంటి స్వల్ప ప్రీమియం కార్లు కూడా 6.3 శాతం క్షీణతను నమోదు చేశాయి. ఈ విభాగంలో కంపెనీ మొత్తం 52,773 యూనిట్లను విక్రయించింది. కానీ ఈసారి ఎంట్రీ లెవల్ కార్లు పెద్ద దెబ్బ తిన్నాయి. ఆల్టో, ఎస్-ప్రెసో వంటి కార్ల అమ్మకాలు 31.5 శాతం తగ్గాయి. 6,822 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి.

## ఓవల్ హీరో సిరాజ్.. అయిదో టెస్టులో గిల్ సేన విక్టరీ.. 2-2తో సిరీస్ సమం

ఓవల్

తీవ్ర ఉత్కంఠ రేపిన ఓవల్ టెస్టులో గిల్ సేన.. ఆరు పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. హైదరాబాదీ స్టార్ బౌలర్ సిరాజ్ .. ఆఖరి రోజు నిప్పులు చెరిగాడు. అయిదో టెస్టులో విజయం సాధించడంతో.. సిరీస్ 2-2 తేడాతో సమమైంది. రెండో ఇన్నింగ్స్‌లో సిరాజ్ అయిదు వికెట్లు తీసి ఇండియన్ విక్టరీలో కీలక పాత్ర పోషించాడు. చివరి రోజు కేవలం 34 రన్స్ టార్గెట్‌తో ఇంగ్లండ్ బరిలోకి దిగింది. ఇండియా గెలవాలంటే మరో నాలుగు వికెట్లు తీయాల్సి ఉంది. అయితే ప్రతి బంతి తీవ్ర టెన్షన్‌గా సాగింది. సిరాజ్ తన స్పీడ్‌తో ఇంగ్లండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. చివరి రోజు జేమీ స్మిత్, ఓవర్టన్, అట్కిన్సన్ వికెట్లను సిరాజ్ తీశాడు. అయిదో రోజు తొలి సెషన్‌లో 28 పరుగులు మాత్రమే చేసి నాలుగు వికెట్లను ఇంగ్లండ్ కోల్పోయింది. గిల్ కెప్టెన్సీలో తొలి సిరీస్ డ్రా అయ్యింది. ఈ సిరీస్‌లో శుభమన్ తన ట్యాలెంట్ చూపించాడు. బ్యాట్‌తో 700 పైగా రన్స్ చేశాడు. ఓవల్ టెస్టు చివరి రోజు కూడా





ప్రతి వికెట్ కోసం బౌలర్లతో గిల్ చర్చించిన తీరు అతని సారథ్యాన్ని నిరూపించింది. గాయపడ్డ క్రిస్ వోక్స్ ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్ చేశాడు. చివరి వికెట్ రూపంలో అతను మైదానంలోకి వచ్చాడు. ఎడమ భుజానికి గాయమైనా.. ఇంగ్లండ్‌ను గెలిపించేందుకు ట్రై చేశాడు. అయితే అతను ఒక్క బంతిని కూడా ఎదుర్కోలేదు.

**స్కోరు బోర్డు**

ఇండియా 224 & 396

ఇంగ్లండ్ 247 & 367

## లక్కీ జాకెట్' వేసుకున్నా.. టీమిండియా గెలిచింది

ఓవల్ టెస్టులో భారత జట్టు చరిత్రాత్మక విజయంతో సిరీస్ కాపాడుకుంది. ఐదో రోజు సిరాజ్ మూడు వికెట్లతో టీమిండియాకు సూపర్ విక్టరీ అందించిన క్షణం మైదానంలోని ప్రేక్షకులే కాదు.. భారత అభిమానులు సంబురాల్లో మునిగిపోయారు. కామెంటరీ బాక్స్‌లో ఉన్న సునీల్ గవాస్కర్ అయితే గట్టిగా అరుస్తూ విజయాన్ని ఎంజాయ్ చేశాడు. చివరి బ్యాటర్ అట్కిన్సన్‌ను సిరాజ్ బౌల్డ్ చేయగానే సహచరులు హర్ష భోగ్లే, ఛతేశ్వర్ పూజారాలతో కలిసి చిరస్మరణీయ విజయాన్ని తనివితీరా ఆస్వాదించాడీ లెజెండ్. అయితే.. ఈ మ్యాచ్ కోసం తాను లక్కీ జాకెట్ ధరించానని సన్నీ తెలిపాడు. ఇంతకూ ఆ జాకెట్ తనకు లక్కీ ఎలా అయిందో తెలుసా..?'సిరీస్




ఫలితాన్ని నిర్ణయించే మ్యాచ్‌లకు నేను ఈ జాకెట్ ధరిస్తాను. ఆస్ట్రేలియాలో గబ్బా టెస్టులో ఇదే జాకెట్‌తో కామెంటరీ చేశాను. అప్పుడు భారత్ చిరస్మరణీయ విక్టరీ సాధించింది. ఇప్పుడు ఓవల్ టెస్టులో టీమిండియా గెలవాలని మళ్లీ నేను అదృష్టంగా భావించే జాకెట్ వేసుకున్నాను. ఇంకేముంది భారత్ అద్భుత విజయంతో సిరీస్ సమం చేసింది' అని గవాస్కర్ సంతోషంగా వెల్లడించాడు. ఓవల్ టెస్టు మూడోరోజు గవాస్కర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో మాట్లాడుతూ తన లక్కీ జాకెట్ గురించి వివరించాడు. 'రేపు నేను నా లక్కీ జాకెట్ వేసుకొని వస్తాను. ఆ జాకెట్‌ను ఆస్ట్రేలియా పర్యటనలో గబ్బా టెస్టులో వేసుకున్నా. ఈసారి మీ కోసం ఆ జాకెట్‌తో వస్తాను. ఆల్ ది బెస్ట్. ఆ దేవుడి ఆశీస్సులు మీకు ఉంటాయి' అని గిల్‌తో తాను చెప్పినట్టు సన్నీ తెలిపాడు. అయితే.. వర్షం కారణంగా నాలుగో రోజు ముగియాల్సిన మ్యాచ్ ఐదో రోజుకు వాయిదా పడింది. సో.. గవాస్కర్ అదే జాకెట్‌తో సోమవారం కామెంటరీ బాక్స్‌లో అడుగుపెట్టాడు.

# స్పోర్ట్స్

## ఎన్‌సీఏలో సూర్య..

### ఆసియా కప్‌లోపు ఫిట్‌నెస్ సాధించేనా..?




భారత టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్ ఆటకు దూరమై రెండు నెలలు కావొస్తోంది. జూన్‌లో 'స్పోర్ట్స్ హెర్నియా' సర్జరీ అనంతరం కోలుకుంటున్న సూర్య ఆసియా కప్ పై దృష్టి సారించాడు. మెగా టోర్నీకి నెలరోజుల సమయం మాత్రమే ఉండడంతో త్వరగా కోలుకునేందుకు సిద్ధమవుతున్నాడు. బెంగళూరులోని ఎన్‌సీఏ లేదా.. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కొన్నిరోజులు రిహాబిలిటేషన్‌లో ఉండనున్నాడు. తాను ఫిట్‌నెస్ సాధించడం కోసం ఎన్‌సీఏలో పునరావాసం కల్పించాలని అతడు ఇప్పటికే భారత క్రికెట్ నియంత్రణ మండలికి తెలియజేశాడు సూర్య.పొట్టి క్రికెట్ సంచనలంగా పేరొందిన సూర్య.. నిరుడు పొట్టి ప్రపంచ కప్ తర్వాత కొత్త సారథిగా బాధ్యతలు చేపట్టాడు. శ్రీలంక పర్యటనలో జట్టును విజయ పథాన నడిపిన ఈ ముంబైకర్.. అనూహ్యంగా గాయపడ్డాడు. దాంతో, స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ అనివార్యం కాగా.. జర్మనీకి వెళ్లాడు. మూడేళ్లలో అతడు ఈ ఆపరేషన్ చేయించుకోవడం ఇది మూడోసారి. సెప్టెంబర్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఆసియా కప్ షురూ కానుంది. ఆలోపే సూర్య కోలుకొని ఫిట్‌నెస్ సాధిస్తాడా? అనేది తెలియాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 9 వ తేదీ నుంచి 28 వరకూ జరిగే ఈ మెగా టోర్నీ జరుగనుంది. భారత జట్టు 15వ తేదీన పాకిస్థాన్‌ను ఢీకొననుంది. 'పొత్తికడుపు కుడివైపు భాగంలో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ విజయవంతమైంది. ఆపరేషన్ ముగిశాక నేను కోలుకొనే దశలో ఉన్నాననే విషయాన్ని మీతో పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. మళ్లీ మైదానంలోకి దిగేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నా' అని ఆస్పత్రి బెడ్ మీద విజయం సంకేతం చూపిస్తూ జూన్ 26న సూర్య సోషల్ మీడియా పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే.



# ఘాటిపై క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన మేకర్స్

## ఆ రోజు నుండే పాలన ప్రారంభం




టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ అనుష్క శెట్టి. హీరోల సరసన నటిస్తూనే లేడీ ఓరియెంటెడ్ చిత్రాలలో తన దైన నటతో ఎంతగానో అలరించింది. బాహుబలితో అనుష్కకి మంచి స్టార్‌డమ్ దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకుంది. కాని ఆ తర్వాత సినిమాల సంఖ్య తగ్గించింది.అడపాదడపా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తుంది. ఇప్పుడు అనుష్క చేస్తున్న తాజా చిత్రం ఘాటీ. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రారంభ దశ నుంచే మంచి హైప్ క్రియేట్ చేసుకుంది. 'వేదం', 'కంచె', 'గౌతమిపుత్ర శాతకర్ణి' లాంటి సినిమాలతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న క్రిష్ – అనుష్క కలయికపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సమర్పణలో , రాజీవ్ రెడ్డి మరియు సాయిబాబా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పోస్టర్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. 'ఘాటీ'ను మొదట ఏప్రిల్ 18 న విడుదల చేయాలని మేకర్స్ ప్రణాళిక వేసినప్పటికీ, షూటింగ్ ఆలస్యం కారణంగా అప్పటికి విడుదల కాలేకపోయింది. తదుపరి, జులై 11 న సినిమా విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటించారు. షూటింగ్ పూర్తవడం, ప్రచార కార్యక్రమాలు మొదలవడం చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు పూర్తి కాకపోవడంతో మళ్లీ వాయిదా పడింది.అయితే సినిమా విజువల్ స్టాండర్డ్స్‌ను అత్యున్నతంగా చూపించాలన్న ఉద్దేశంతో నాణ్యతపై రాజీ పడకుండా గ్రాఫిక్స్ పనులను జాగ్రత్తగా పూర్తిచేస్తున్నామని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి.తాజాగా ఘాటీ మేకర్స్ గుడ్ న్యూస్ ప్రకటించారు. ఈ సినిమాకి సంబంధించిన రిలీజ్ తేది, ట్రైలర్ ఆగస్ట్ 6 బుధవారం ప్రకటించనున్నట్టు తెలియజేశారు. మీ నిరీక్షణ ముగించే సమయం ఆసన్నమైంది. త్వరలో ఆమె పాలన ప్రారంభం అవుతుందంటూ తెలియజేశారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అనుష్క మళ్లీ మ్యాజిక్ చేస్తుందా? క్రిష్ చూపించే విజువల్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంటుందో త్వరలోనే తెలుస్తుంది.

# పాక్ క్రికెటర్‌తో తమన్నా భాటియా పెళ్లి ..

## అసలు విషయం చెప్పిన మిల్కీ బ్యూటీ

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా పెళ్లి గురించి ఇటీవల అనేక ప్రచారాలు నెట్టింట హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తన పెళ్లి గురించి వస్తున్న పుకార్లపై స్పందించారు తమన్నా. మూడు పదుల వయసు దాటినా ఇంకా వివాహ బంధంలోకి అడుగుపెట్టని తమన్నా, పలువురిని వివాహం చేసుకోబోతుందని సోషల్ మీడియాలో జోరుగా వార్తలు వచ్చాయి. గత కొంతకాలంగా పాక్ మాజీ క్రికెటర్ అబ్దుల్ రజాక్‌ని పెళ్లి చేసుకోబోతున్నట్టు ప్రచారం జరగగా, తాజాగా ఈ రూమర్స్‌పై ఆమె స్పష్టత ఇచ్చారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తమన్నా సోషల్ మీడియాలో ఇలాంటి గాసిప్స్ ఎలా పుట్టుకొస్తాయో తెలియదు. గతంలో ఒకసారి జ్యువెల్లరీ షాపు ఓపెనింగ్ కోసం అబ్దుల్ రజాక్‌తో కలిసి వెళ్లాను. అంతే కానీ మాకు ఎటువంటి వ్యక్తిగత సంబంధం లేదు.ఒక పబ్లిక్ ఈవెంట్‌లో కలిసి కనిపించినంత మాత్రాన పెళ్లి రూమర్స్ రావడం ఆశ్చర్యంగా ఉంది అని తెలిపారు తమన్నా. అలాగే ఒకప్పుడు విరాట్ కోహ్లీతో డేటింగ్ చేసారన్న వార్తల గురించి కూడా మాట్లాడుతూ.. ఒక్కసారి మాత్రమే నేను విరాట్‌ను కలిసాను. ఆ క్షణమే అనేక రూమర్లు వచ్చాయి. ఆ టైంలో మానసికంగా చాలా ఇబ్బంది పడ్డాను. నిజానికి అప్పటి తరువాత మళ్లీ విరాట్‌ను కలిసే అవకాశమే రాలేదు అని తెలిపారు.మొత్తానికి కొంత కాలంగా తమన్నా పెళ్లికి సంబంధించి అనేక రూమర్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్న నేపథ్యంలో ఈ భామ ఇచ్చిన క్లారిటీతో పుకార్లకి పులిస్టాప్ పడినట్టే అని చెప్పాలి.కొద్ది రోజుల క్రితం తమన్నా.. విజయ్ వర్మతో డేటింగ్‌లో ఉంది. కలిసి సరదాగా తిరిగారు. ఫుల్‌గా ఎంజాయ్ చేశారు. కాని ఉన్నట్టుండి వారిద్దరు బ్రేకప్ చెప్పుకున్నారు. ఇంత వరకు ఈ ఇద్దరు కూడా వారి బ్రేకప్ గురించి ఎలాంటి కామెంట్స్ చేయలేదు. ఇక ప్రస్తుతం తమన్నా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకుంటే తానే ప్రకటిస్తానని స్పష్టం చేశారు. అభిమానులు, మీడియా తన వ్యక్తిగత జీవితంపై అవాస్తవ వార్తలు సృష్టించవద్దని కోరారు.

# మహావతార్ నరసింహకి కలెక్షన్ల వర్షం

## వంద కోట్ల మార్క్‌ని అవలీలగా దాటేసిన యానిమేటెడ్ మూవీ..




ఒక సినిమా విజయం సాధించాలంటే భారీ బడ్జెట్, స్టార్ హీరోలు, రొంటిక్ సీన్లు, ఐటెం పాటలు అవసరం లేదని 'మహావతార్ నరసింహ' యానిమేషన్ చిత్రంతో రుజువైంది. స్టార్ కాస్టింగ్ లేని ఈ సినిమా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుంది.. రొటీన్ కమర్షియల్ ఫార్ములాలకు దూరంగా, కథకే ప్రధానంగా నిలిచిన ఈ చిత్రం భారత బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. హెూంబలే ఫిల్మ్స్ (కేజీఎఫ్, కాంతార, సలార్ ఫేమ్) మరియు క్లీమ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ చిత్రం, జూలై 25న దేశవ్యాప్తంగా పరిమిత థియేటర్లలో విడుదలైంది. ఇప్పటికీ ప్రేక్షకుల నుంచి భారీ ఆదరణ లభిస్తోంది.దేవతల – రాక్షసుల మధ్య మహా సంగ్రామాన్ని ఆధారంగా తీసుకొని, ప్రహ్లాదుని చరిత్ర, హిరణ్యకశిపుడితో విష్ణువు రూపమైన నరసింహుడు పోరాటం వంటి పౌరాణిక అంశాల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించారు. 15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం తొలి రోజు ?1.75 కోట్లు మాత్రమే వసూలు చేసింది. కానీ మౌత్ టాక్ బలంగా ఉండటంతో కలెక్షన్లు భారీగా పెరిగాయి.10 రోజులకు గాను 105 కోట్లు వసూలు చేసి భారత చరిత్రలో అత్యధికంగా వసూలు చేసిన యానిమేటెడ్ సినిమాగా నిలిచింది. 'మహావతార్ నరసింహ' విజయం ద్వారా మరోపక్క పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమాకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. హిందూ సంస్థలు, స్వామీజీలు కూడా ఈ చిత్రాన్ని స్వయంగా ప్రమోట్ చేయడమే కాక, ప్రత్యేక ప్రదర్శనలకు హాజరవుతున్నారు. హైదరాబాద్‌లో 200 మంది స్వామీజీలు కలిసి ఓ థియేటర్‌లో ఈ సినిమా ప్రత్యేకంగా వీక్షించడం, ఈ చిత్రం ప్రాచుర్యం ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తుంది. ఈ విజయం 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'పై భారీ అంచనాలను నెలకొల్పుతోంది. రాబోయే రోజుల్లో మరిన్ని పౌరాణిక కథల ఆధారంగా యానిమేషన్ సినిమాలు వెలుగు చూడబోతున్నాయి. రానున్న రోజులలో మరిన్ని భారతీయ యానిమేషన్ సినిమాలకు దారి తీసే మార్గదర్శక చిత్రంగా మహవతార్ నరసింహ నిలవబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తన బర్త్ డే పార్టీలో మృణాళ్ ధరించిన ఈ డ్రెస్ ఎన్ని లక్షలో తెలుసా?



సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాలతో తెలుగు ఆడియెన్స్ కు కూడా బాగా చేరువైపోయింది బాలీవుడ్ అందాల తార మృణాళ్ ఠాకూర్. ప్రస్తుతం అడివి శేష్ సరసన డెకాయిట్ అనే సినిమాలో నటిస్తోందీ స్టార్ హీరోయిన్. అలాగే హిందీలోనూ పలు క్రేజీ ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉంటోంది. ఇదిలా ఉంటే శుక్రవారం (ఆగస్టు 01) 34వ వసంతంలోకి అడుగు పెట్టింది మృణాళ్. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలిపారు. ఇక తన పుట్టిన రోజును పురస్కరించుకుని తన ఫ్రెండ్స్‌కు గ్రాండ్ పార్టీ ఇచ్చింది మృణాళ్. తమన్నా, మౌనీ రాయ్, నుష్రత్ బరూచా, రోష్ని వాలియా తదితర సినీ తారలు హాజరయ్యారు. మృణాళ్ బర్త్ డే పార్టీ కి సంబంధించిన ఫొటోలు కూడా నెట్టింట బాగా వైరలయ్యాయి. ఇదే క్రమంలో మృణాళ్ ధరించిన డ్రెస్ కూడా హాట్ టాపిక్ గా మారింది. ఎందుకంటే ఈ డ్రెస్ చాలా సింపుల్ గా ఉన్నప్పటికీ, ధర చూస్తే మాత్రం కళ్లు బైర్లు కమ్మాల్సిందే. మృణాల్ పుట్టినరోజు సందర్భంగా లూయిస్ విట్టన్ ఫాల్-వింటర్ 2022 కలెక్షన్ నుంచి అద్భుతమైన పూల జాక్వర్డ్ మినీ డ్రెస్ ధరించింది. .ఇటలీలో తయారు చేసిన ఈ డ్రెస్ ధర సుమారు రూ. 2.83 లక్షలు అని తెలుస్తోంది. దీంతో ఈ విషయం తెలుసుకున్న వారందరూ ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఈ ఒక్క డ్రస్సుతో ఒక మిడిల్ క్లాస్ ఫ్యామిలీ ఆరు నెలల పాటు ఎంతో విలాసవంతంగా గడిపేయవచ్చు అని కామెంట్స్ చేస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492